### కోవిడ్ నేపథ్యంలోనూ సీఎంఆర్‌లో...

# ప్లేస్‌మెంట్లు ఆశాజనకం

**బెంగళూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):** కొవిడ్ విసిరిన పెనుసవాల్‌ను తమ యూనివర్సిటీ విద్యార్థులు ధీరోచితంగా ఎదుర్కొన్నారని నగరంలోని సీఎంఆర్ యూనివర్సిటీ పేర్కొంది. ఈ మేరకు నగరంలో సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కొవిడ్ అవధిలోనూ వంద శాతం ప్లేస్‌మెంట్లు సాధించామని విద్యార్థులకు సగటున రూ4.34 లక్షల వార్షిక ప్యాకేజీ లభించిందని వెల్లడించింది. ఎంబీఏ విద్యార్థి కేకే సుబ్బయ్య అత్యధికంగా రూ.7 లక్షల ప్యాకేజీ అందుకున్నాడని, నలుగురు విద్యార్థులకు రూ.6 లక్షల ప్యాకేజీ దక్కిందని పేర్కొన్నారు.